675) సామంతం/నాట

ప॥ ధృవవిభీషణాదులు సాక్షి। వివరపుజీవులు వెదకేదిది॥

చ॥ దేవేంద్రసంపద దిక్కులకెక్కుడు। కావిరినది యొక కాలముది।
తావున శ్రీహరిదాసులసంపద। తేవల నెన్నడు దీరనిది॥

చ॥ బలువుగ నడచేటి బ్రహ్మపట్టమును। తోలుబ్రహ్మాండముతోడిది।
జలజాక్షునినిజశరణాగతి యిది। కలికాలమునకు గాణాచి॥

చ॥ వైకుంఠమున కివ్వలిలోకంబులు। రాకల పోకల రచనలవి।
యీకడ శ్రీవేంకటేశ్వరుసన్నిధి। పైకొని దొరకిన బ్రదికేదిది॥